# పెద్దరికం

రెండుచింతల భానుమతి




"అమ్మా! నాకు హైదరాబాదుకి ట్రాన్స్‌ఫర్ అయింది. ఇంకో పదిహేను రోజుల్లో జాయిన్ అవాలి. నువ్వు కూడా నాతోపాటు వచ్చెయ్యడానికి సిద్ధం అవు" అన్నాడు రవి.

"పిచ్చినాగన్నా! నేను నీతో వచ్చెయ్యటవేమిటిరా? ఈ ఊరూ ఈ ఇల్లూ మీ నాన్నగారికి ఎంతో ఇష్టమైనవి. నేనీ ఇంటికి వచ్చి ఇరవై అయిదేళ్లు అయ్యాయి. మీ నాన్నగారిప్పుడు లేరు. నేను నీతో వచ్చేస్తే ఈ ఇల్లు, మనకున్న కాస్త పొలం ఎవరు చూసుకుంటారు? అయినా నువ్వు వెళ్లేది హైదరాబాదుకే కదా! అక్కడ హాయిగా మా తమ్ముడింట్లో వుండచ్చు. నిన్ను నెత్తిని పెట్టుకుని చూసుకుంటాడు" అంది తల్లి సీతమ్మ.

"ఇదిగో, ఈ సుత్తి ఫిటింగులు పెట్టకు. నా ఫ్రెండ్స్ ఇద్దరు పేయింగ్ గెస్టులుగా వుంటున్నారు. ఈ ఇంట్లో ఇంకో మనిషికి ఖాళీ వుందట. నన్నూ అక్కడికి రమ్మన్నారు. హాయిగా వుంటాను. నువ్వేం బెంగ పెట్టుకోకు" అని చిరాకు పడ్డాడు రవి.

"అదేవిట్రా అలా అంటావ్? వాడు తోడబుట్టిన వాడైనా అమ్మానాన్నల కంటె ఎక్కువ ప్రేమ చూపించాడు నామీద. వాడే గనక కోర్టుల చుట్టూ తిరిగి ప్రయత్నించకపోతే ఈ ఇల్లూ, పొలమూ అక్రమంగా దోచుకుందామనుకున్న మీ బాబాయిల దగ్గరనుంచి మనకు దక్కేవి కాదు. అంతేకాదు, నా పెళ్లికి కట్నం ఇచ్చాననే నెపంతో మా నాన్న తన ఆస్తినంతా వాడి పేర రాస్తే, ఆయనతో వాదించి విల్లు తిరగ రాయించి సగం ఆస్తి నాకూ వచ్చేలా చేశాడు. మా వదిన కూడా బంగారు తల్లి గనుక ఏనాడూ నాకు ఏ సాయం చేసినా అడ్డు చెప్పలేదు. ఎలాగూ వాళ్ల అమ్మాయిని చేసుకోబోతున్నావు కనుక వాళ్లింట్లో వెళ్లిం వుంటే మీరిద్దరూ ఇంకాస్త దగ్గరవచ్చు. నువ్వు గనక నే చెప్పినట్టు చెయ్యకపోతే నేను ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను" అని తన మాట కాస్త గట్టిగానే చెప్పింది సీతమ్మ.

"నీ వెధవ ఎమోషనల్ బ్లాక్‌మెయిలింగ్ ఒకటి. సర్లే, అలాగే ఆయనకి ఉత్తరం రాసి అక్కడికే తగలడతాలే" అని విసుగ్గా వెళ్లిపోయాడు రవి.

* * *

"ప్రియమైన మావయ్యకి-

రవి వ్రాయునది. అంతా క్షేమం. నాకు అనుకోకుండా హైదరాబాదు ట్రాన్స్‌ఫర్ అయింది. ఇంకో పదిరోజుల్లో అక్కడ వుంటాను. నేను నా స్నేహితులతో కలిసి వాళ్ల రూంలో వుండాలనుకుంటున్నాను.

ఇట్లు

ప్రేమతో

రవి."

పోస్టల్ కవర్ని అటూ ఇటూ తిప్పి మల్లిక ఫ్రమ్ అడ్రస్ చదువుతూ వుంటే రాఘవయ్య అడిగాడు ఉత్తరం ఎక్కణ్నించీ అని.

"ముష్టిబావ రాశాడు" అంది.

"ఏవిటా పెద్దంతరం చిన్నంతరం లేకుండా. బావ అనాలిగానీ ముష్టిబావ ఏవిటి?" అని ఖస్సుమన్నాడు రాఘవయ్య.

'ఈయనకి కాస్త కూడా సెన్సాఫ్ హ్యూమర్ లేదు. వాళ్లింటి పేరు 'ముష్టి' వారే కదా! నా సామిరంగా ఈయన నాకు వచ్చేజన్మలో కూతురుగా పుట్టాలి-ఫుట్‌బాల్ ఆడేసుకుంటా. అంతవరకూ ఎందుకు- ఆ ముష్టిబావ గనక ఇంట్లో తిష్టవేస్తే వాడ్నీ ఒక చూపు చూసేస్తా' అని కసిగా అనుకుంది మల్లిక.

* * *

అమ్మ చెప్పిన ప్రకారం వీళ్లని చూసేస్తే గొడవ వదిలిపోతుందని రవి పెట్టేబేడాతో సరాసరి మావయ్య ఇల్లు చేరి తలుపు తట్టాడు.

తలుపు తెరిచిన మల్లిక- రవిని సామానుతో చూసి 'వార్నీ! వీడిక్కడ సెటిల్ అవడానికే వచ్చాడు' అనుకుని రవికి ఒక లుక్ ఇచ్చి లోపలికి వెళ్లిపోయింది.

ఎవరా వచ్చిందీ అనుకుంటూ ముందు గదిలోకి వచ్చిన రాఘవయ్య మేనల్లుణ్ని చూడగానే తెగ సంబరపడిపోయి "రారా! బావున్నావా? ప్రయాణం బాగా సాగిందా? చూడు, ఉత్తరంలో ఏదో ఫ్రెండ్స్‌తో కలిసి వుంటానని రాశావు. అదేం కుదరదు. ఇక్కడే వుండాల్సిందే. సామాన్లు లోపల పెట్టు. అమ్మ బావుందా? ఏమేవ్, రవి వచ్చాడు. ఒకసారి పలకరించి వెళ్లు. నాతోపాటే టిఫిన్ తింటాడు. సిద్ధం చెయ్యి" అంటూ హడావిడి చేసేశాడు.

'చచ్చింది గొర్రె' అనుకున్నాడు రవి. "ఈ ఒకసారికీ...." అని అనేలోపే "బయట వుండే ప్రయత్నాలు ఏవీ చెయ్యకు. మాట్లాడకుండా సామాను లోపల పెట్టు" అంటూ రవిని మారు మాట్లాడనివ్వలేదు రాఘవయ్య.

'నా ఖర్మ! వీడు ఇక్కడే సెటిల్ అయిపోతున్నాడు' అనుకుంటూ నెత్తి కొట్టుకుంది మల్లిక.

* * *

అమ్మా నాన్న ఇద్దరూ ఇంట్లో లేనప్పుడు రవి గదిలోకి విసురుగా వచ్చింది మల్లిక. "చూడూ! అమ్మానాన్నలకి నువ్వంటే ఇష్టం కావచ్చునేమో కానీ నాకు మాత్రం నువ్వంటే మంట. అసలు నా కళ్లకి నువ్వు ఎలా కనిపిస్తావో చెప్పనా?" అంది కోపంగా.

"చెప్పు" అన్నాడు రవి నవ్వాపుకుంటూ.

"గోచీ పెట్టుకుని ఫిష్ మార్కెట్‌లో చేపలు అమ్ముకునే వాడిలా వుంటావు. ఒక్కసారి అద్దంలో మొహం చూసుకో. నువ్వే ఒప్పుకుంటావు" ఎగతాళి చేసింది మల్లిక.



"అలాగా! నువ్వు మాత్రం నా కంటికి అలా కనిపించవు. ఎలా కన్పిస్తావో చెప్పనా? చక్కగా పచ్చబొట్టు పొడిపించుకుంటే నోట్లో సుట్ట ముక్కెట్టుకుని సింతకాయలమ్ముకునే అప్పలమ్మలా వుంటావు. నువ్వేతంతావూ?" కవ్వించాడు రవి.

"నా కంటికి నువ్వు వట్టి దండగ" మల్లిక అంది.

"నాకు మాత్రం నువ్వు ఉడికితే పెద్ద పండగ" అన్నాడు రవి.

"ఛీ...ఫో.." అని విసురుగా వెళ్లిపోయింది మల్లిక.

ఒక అయిదు నిమిషాలు ఆగి, మల్లిక గది దగ్గరకెళ్లి, "ఐనదేదో ఐనదీ... ఇక గానమేలే ప్రేయసీ" అంటూ పాడాడు రవి. మల్లిక ఢామ్మని తలుపు వేసుకుంది.

ఇలా చీటికీ మాటికీ రాఘవయ్యకి తెలియకుండా ఇద్దరూ గిల్లికజ్జాలాడుకుంటూ ఒకరి మీద ఒకరు చెణుకులు విసురుకుంటూ వుండడం పరిపాటైపోయింది.

వీళ్లిద్దరి కీచులాటలూ గమనించి, ఒకరోజు విషయం కదిలించింది రాఘవయ్యతో భార్య సుశీల. "మల్లికకు ఇష్టం లేనట్టుందండీ! పోనీ వేరే సంబంధం చూద్దామా?"

ఇది విని రాఘవయ్య కస్సుమన్నాడు. "తెలిస్తే తెలిసినట్టుండు, తెలియకపోతే తెలియనట్టుండు. వాళ్లిద్దరూ చిలకాగోరింకల్లా వుంటే అర్ధం పర్ధం లేని మాటలు మాట్లాడతావేటి? వాళ్లిద్దరికీ కచ్చితంగా పెళ్లి జరిగితీరాల్సిందే. ఈ మాట వాళ్లు పుట్టినప్పుడే నిర్ణయించాం నేనూ అక్కా" అంటూ సుశీల మాట కొట్టిపడేశాడు.

'నా ఖర్మ! చాదస్తపు మొగుడు చెప్తే వినడు, గిల్లితే ఏడుస్తాడు అన్నట్టు ఈయన ధోరణే ఈయనది కానీ సరిగ్గా విషయాన్ని అర్ధం చేసుకోరు కదా' అనుకుని నెత్తి కొట్టుకుంది సుశీల.

అయినా పట్టువదలని విక్రమార్కుడిలా, "అది కాదండీ! ఇలా ఇంట్లో ఇంట్లో సంబంధాలు చేసుకుంటే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా వుండరంటారు. వాళ్ల పిల్లల భవిష్యత్తు ఆలోచించయినా మనం ఈ పెళ్లి చెయ్యకపోవటం సబబనిపిస్తోంది" అంది సుశీల.

"ఏమే, మనిద్దరం మేనత్త మేనమామ బిడ్డలం కాదేమిటి? మన పిల్లలు సుబ్బరంగా లేరూ? ఇంక ఈ విషయం మాట్లాడకు" అన్నాడు.

★ ★ ★

ఒక శనివారం ఆఫీసునుంచి కొంచెం త్వరగా

వచ్చాడు రవి. తలుపుకి ఒక తాళం, ఆ తాళానికి ఒక చీటీ కనిపించాయి. తీసి చూస్తే-

"ముష్టిబావ-

అమ్మానాన్నగారూ అనుకోకుండా ఊరెళ్లారు. నీకు వండి పెట్టమని నాతో చెప్పారు. నేను నా ఫ్రెండ్ ఇంట్లో వుండడానికి వెళుతున్నాను. అమ్మా వాళ్లు తిరిగి వచ్చేవరకూ అక్కడే వుంటాను. పక్కింటి మాధవికి తాళం చెవి ఇచ్చాను. తీసుకుని నీ తిప్పలు నువ్వు పడు. అమ్మానాన్నలతో ఈ సంగతి చెప్పావో... తస్మాత్ జాగ్రత...!

-మల్లిక"

నిట్టూర్పు విడుస్తూ 'ఖర్మరా దేవుడా' అనుకున్నాడు.

పక్కింటికెళ్లి బెల్ కొట్టగానే "ఎవరూ?" అంటూ ఒక అందమైన అమ్మాయి తలుపు తీసింది. విషయం విని తాళం చెవి తెచ్చిచ్చింది.

* * *

ఆర్నెల్లు గడిచాయి.

ఓ రోజు రాఘవయ్య మేనల్లుడ్ని పిలిచి- "ఒరేయ్ నీకు మల్లికనిచ్చి పెళ్లిచేద్దామనుకుంటున్నా. నీ అభిప్రాయం ఏవిటి?" అన్నాడు.

"నాకు కొంచెం టైమ్ ఇవ్వు మావయ్యా. ఏ సంగతీ చెప్తా" చెప్పాడు రవి.

అటుగా వెళుతున్న మల్లిక ఈ సంభాషణ విని- 'ఛీ! వీడంటే ఎంత ఇష్టం లేదని మాటలతోనే కాకుండా చేతలతో చెప్పినా చెవిటివాడి చెవిలో శంఖం ఊదిట్టయింది' అనుకుంది.

కాసేపాగి రవి గదిలోకెళ్లి ఒక చీటీ అందించింది.

'సాయంకాలం సుందరయ్య పార్కుకి రా' అని రాసుంది చీటీలో.

సాయంత్రం పార్కులో కలవగానే "ఏవిటి సంగతి చెప్పు" అన్నాడు రవి.

"చూడూ, నేను పక్కింటి మాధవి వాళ్ల బావని ప్రేమించా. నువ్వు దయచేసి విషయం అర్థం చేసుకుని నాన్నతో పెళ్లి ఇష్టంలేదని చెప్పవా? నేను చెప్తే ఆయన వినడు. మాధవి వాళ్ల బావకి తల్లీతండ్రీ లేరని మాధవి నాన్నగారే అతన్ని చదివించి ఒక ఉద్యోగిని చేశాడు. మా పరిచయం అయి ఇప్పటికి మూడేళ్లయింది. ఈ విషయంలో నువ్వే సాయం చెయ్యగలవు" అంది మల్లిక నీళ్లు నమలకుండా.

"అమ్మో, నా వల్లకాదు మీ నాన్నని ఒప్పించడం. అయినా ఆయనకి మాటిచ్చాను పెళ్లి చేసుకుంటానని. ఇప్పుడు వెనక్కి తగ్గితే నా తాట వలిచేస్తాడు" అన్నాడు రవి.

"ఆయనకి ఇచ్చిన మాటకంటే మన జీవితాలు ముఖ్యం కాదా?" మల్లిక అడిగింది దీనంగా.

"ఏమో బాబూ! ఈ విషయంలో నేనేమీ చెయ్యలేను" తేల్చి చెప్పేశాడు రవి.

"ఛీ... నీ మనసు అస్సలు కరగదా ఇంత వేడుకుంటున్నా కూడా?" మల్లిక ఆఖరి ప్రయత్నం.

"ఇది మనస్సమ్మా, వెన్న-నెయ్యి కాదు కరగడానికి" వెక్కిరింపుగా అన్నాడు రవి.

"ఛీ.. నువ్వు వింటావనుకోవటం నా మూర్ఖత్వం. నిన్ను ఒప్పించటానికి వచ్చానే, నన్ను చెప్పు తీసి కొట్టుకోవాలి" అని విసవిసా వెళ్లిపోయింది మల్లిక.

* * *

ఆరోజు శనివారం. రవి ఆఫీసు నుంచి వచ్చేసరికి అమ్మని చూసి- ఆశ్చర్యపోయాడు. "ఏవిటిలా హఠాత్తుగా ఊడిపడ్డావు?" అని అడిగాడు.

"ఏవీ లేదురా, మిమ్మల్నందర్నీ చూడాలనిపించింది. అందుకే వచ్చా" అంది.

మల్లిక మేనత్తని చూసి చాలా సంబరపడిపోయింది. 'పోనీలే, ఈవిడతో మొరపెట్టుకుంటేనన్నా సమస్యకి పరిష్కారం దొరుకుతుంది' అనుకుంది.

సమయం చూసి విషయం ఎత్తుదామని చూస్తుంటే అసలు చాన్సే దొరకటం లేదు. అమ్మానాన్నలలో ఎవరో ఒకరు ఆవిడతోనే వుండడంతో మల్లికకు ఆవిడతో మాట్లాడే అవకాశమే కుదరలేదు.

ఆదివారం భోజనాలయిన తర్వాత రాఘవయ్య బాంబు పేల్చాడు. "ఒరేయ్ రవీ! అమ్మా మల్లికా! ఈరోజే మీ పెళ్లి నిశ్చితార్థం. మధ్యాహ్నం మూడింటికి. మన పురోహితుడు ఈరోజు చాలా మంచిదని చెప్పారు" అన్నాడు.

రవి, మల్లిక ఇద్దరూ నిశ్చేష్టులయ్యారు.


కొన్ని క్షణాలయ్యాక రవి ధైర్యం



## పంజాబీ వరుడు

ప్రస్తుతం జోరు జోరుగా సినిమాల్లో నటిస్తున్న బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఈమధ్యనే తన 28వ ఏట అడుగుపెట్టింది. ముప్పయిల్లోకి వస్తున్నారు కదా, పెళ్లెప్పుడు అంటే- 'మరో అయిదేళ్లలో వివాహం చేసుకోవాలనుకుంటున్నాను' అంటూ, నేను పెళ్లంటూ చేసుకుంటే పంజాబీ వరుడినే చేసుకుంటాను అని సెలవిచ్చింది. మరి ఆ వరుడు కూడా సినిమా వాడా, సినిమాలకు సంబంధం లేని వాడా అని అడిగితే- ఇంకా ఐదేళ్ల టైముంది కదా అంటూ మాట మార్చేసింది.

కూడగట్టుకుని చెప్పడం మొదలుపెట్టాడు. "చూడు మావయ్యా! నిన్ను బాధపెట్టాలనో నీ మనసు నొప్పించాలనో నేను మాట్లాడడం లేదు. నీకు అమ్మ మీద నా మీద ఎంత ప్రేమ వుందో నాకు తెలుసు. నేను చెప్పే మాటలు నిన్ను బాధిస్తాయని తెలుసు. అందుకే నన్ను క్షమించి అర్థం చేసుకోమని ప్రార్థిస్తున్నాను. నాకు, మల్లికకి, ఒకరి మీద ఒకరికి ఏ అభిప్రాయం కానీ ఇష్టం కానీ లేవు. మల్లికకి మన పక్కింటి శేషు గారి మేనల్లుడంటే ఇష్టం. నాకు అంతా చెప్పింది. నాకు వాళ్లమ్మాయి మాధవి అంటే ఇష్టం. ఇష్టంలేని పెళ్లి చేసుకుంటే మేమిద్దరం కొట్టుకుంటూ మిమ్మల్నందర్నీ బాధ పెట్టినవాళ్లం అవుతాం. దానివల్ల అమ్మకి కానీ నీకు కానీ ఏమాత్రం సుఖం వుండదు. అయినా మాతో ఒక్క మాటైనా చెప్పక్కరలేదా? అసలు మా గురించి మీరేమనుకుంటున్నారు? మా ఇష్టాఇష్టాలతో పనిలేదా? మా అభిప్రాయాలు కూడా తెలుసుకోకుండా ఈ ఏర్పాట్లన్నీ ఎలా చేశారు?" కాస్త ఆవేశంగానే అడిగాడు.




రాఘవయ్య ఏం తక్కువ తినలేదు. "ఏరా! నేను నీతో మీ ఇద్దరికీ పెళ్లి చేయాలని ఉన్నదని చెప్పినప్పుడు నువ్వు నీ అభిప్రాయం చెప్పడానికి టైమడిగావేగానీ ఇష్టం లేదని చెప్పలేదుగా. మల్లిక కూడా తనకిష్టం లేదని నాతో ఎన్నడూ అనలేదు. నేనీ విషయం ఎత్తి అప్పుడే అప్పుడే ఆర్నెల్లయింది. మీకిద్దరికీ ఇష్టమే అనుకున్నాను. కాబట్టి ఇప్పుడు ఈ విషయంలో ఇంకోసారి ఆలోచించే పనే లేదు" అని ముగించాడు.

మల్లిక నోట మాట రాక ఏడుస్తూ లోపలికి వెళ్లిపోయింది. రవి తన వెంటే లోపలికి వెళ్లాడు. "మల్లీ! నిన్ను పెళ్లి చేసుకోవాలనే అభిప్రాయమే నాకు లేదు. కేవలం నిన్ను ఉడికించటానికి ఆరోజు నీతో అలా చెప్పా. మావయ్యతో నీ సంగతీ నా సంగతీ చెప్పి నెమ్మదిగా ఒప్పిద్దామనుకుంటుండగా ఈ లోపల ఈయన ఇలా బాంబు పేల్చాడు" అన్నాడు అనునయిస్తూ.

ఇద్దరికీ ఏం చేయాలో తోచలేదు. కానీ, ఏమైనా సరే పీటల మీద కూర్చోకూడదని నిశ్చయించుకున్నారు.

టైము మూడు అవుతోందనగా చక్కగా తయారై మాధవి. వాళ్లమ్మా నాన్నలతో వచ్చింది. వెనకాలే వాళ్ల బావ కూడా వచ్చాడు. వాళ్లని చూసిన మల్లిక రవిలకి ఏమీ అర్థం కాలేదు.

రాఘవయ్యగారు ముసిముసి నవ్వులు నవ్వుతూ రవి, మల్లికల వంక చూసి "ఏవ్రా! షాకులూ సర్‌ప్రయిజులూ ఇవ్వటం మీకే తెలుసనుకున్నారా? నేను మీకంటే పెద్దవాణ్ణి. రెండాకులు ఎక్కువే చదివాను. మీ ఇద్దర్నీ గమనించలేదనుకున్నారా? నువ్వు చీటికీ మాటికీ పక్కింటికెళ్లటం, అప్పుడప్పుడు మాధవితో బయటికెళ్లటం, వాళ్ల బావతో మల్లిక చనువుగా వుండడం- అంతా గమనించా. కావాలనే సుశీల నాకు నచ్చచెప్పటానికి ప్రయత్నించినప్పుడు కొట్టిపడేసినట్టు నటించాను. తర్వాత మీ అమ్మతో కలిసి వెళ్లి మాధవి అమ్మానాన్నలతో మాట్లాడి మల్లికని మాధవి బావ ప్రకాష్‌కిచ్చి, మాధవితో రవికి పెళ్లి చేద్దామని నిర్ణయించాం. ముందే మీతో చెప్పేస్తే థ్రిల్ వుండదని ఈ డ్రామా ఆడా. ఇప్పుడు మీరిద్దరూ త్వరగా తయారయి రండి. ఇంకా పని నిమిషాలే టైముంది" అన్నాడు.

రవీ, మల్లికా ఆనంద సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయి వెంటనే తేరుకుని రెడీ అవటానికి వాళ్ల గదుల్లోకి పరిగెత్తారు.

○

# తెలివైన ఇలియానా!

ఇలియానా కూడా అశిన్ రూటులో పయనిస్తోందా? ఏమో అలాగే వుందంటున్నారు సినీజనాలు. మరేం లేదు, ఈమధ్య ఇలియానా యాడ్స్ చేయడానికి ఎక్కువగా ఇంటరెస్ట్ కనబరుస్తోందిట. అశిన్ కూడా సినిమాల కంటే యాడ్స్‌లో అయితే జనాల్లో నిత్యం కనిపిస్తూ పాపులారిటీ పెంచుకోవచ్చు అని అభిప్రాయపడింది. ఇలియానా కూడా ఇదే రూట్లో వెళ్లాలనుకుంటున్నట్టుంది. యాడ్స్‌లో కొద్దిపాటి నటనకే కోట్లు సంపాదించవచ్చు, దాంతోపాటే పాపులారిటీ కూడా వస్తుంది.

